# క్రైస్తవునిగా మారిన నీ స్థితి, స్థాయి, విధి

మన దేశములో ఒక వ్యక్తి పుడితే ఆ వ్యక్తికి పుట్టుకతోనే మన దేశ పౌరసత్వము వస్తుంది. ఆ వ్యక్తి మన దేశ జనాభ లెక్కలలో చేర్చబడతాడు. మన దేశంలో ఎక్కడైనా నివసించుటకు, సంచరించుటకు, చదువుకొనుటకు, ఉద్యోగ వ్యాపారములు చేసికొనుటకు ఏ ఆటంకము లేకుండా వీలు కలుగుతుంది. ఇవి శరీర సంబంధమైనవి.

అలాగే యేసయ్యను రక్షకుడని ప్రభువని నమ్మి బాప్తిస్మము ద్వారా ఆత్మ సంబంధంగా క్రీస్తులో జన్మించిన వారికి పరిశుద్ధ గ్రంధం ఎన్నో అమూల్యమైన విషయాలలో పాలిభాగస్థులను చేసింది. అవేంటో వాక్యములో గమనిద్దాం.

1. **A Member of the body of Christ (దేవుని సంఘములో సభ్యుడు):-**

   1తిమెతి 3:15- **అయినను ఆలస్యము చేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులు నీకు వ్రాయుచున్నాను.ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది.**

2. **A Citizen in Gods kingdom (దేవుని రాజ్యములో పౌరుడు ):-**

   ఫిలిప్పీ:3:20 – **మన పౌరస్థితి పరలోకమునందున్నది: అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము.**

   యోహా 3:5 యేసు ఇట్లనెను ఒకడు నీటి మూలము గాను ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

   మత్త 18:3 మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

3. **A Child in Gods family (దేవుని కుటుంబములో శిశువు ):-**

   ఎఫెసీ :3:14- **ఈ హేతువు చేత పరలోకమునందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట మెకాళ్ళూని.**

4. **A sheep in the Lords fold (దేవుని దొడ్డిలో గొఱ్ఱె):-**

యోహా 10:1-16 గొఱ్ఱెల దొడ్డిలో ద్వారమున ప్రవేశింపక వేరొక మార్గమున ఎక్కువాడు దొంగయు దోచు కొనువాడునై యున్నాడు..................నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును. తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో అలాగే నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు గొఱ్ఱెల కొరకు నా ప్రాణము

పెట్టుచున్నాను. ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు. వాటిని కూడ నేను తోడుకొని రావలెను, అవి నా స్వరము వినును, అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును.

## 5. A Soldier in the Lords army (దేవుని సైన్యములో సైనికుడు):-

**2తిమో 2:3,4** క్రీస్తు యేసు యొక్క మంచి సైనికుని వలె నాతో కూడ శ్రమను అనుభవించుము. సైనికుడెవడును యుద్ధమునకు పోవునప్పుడు తన్ను దండులో చేర్చుకొనిన వానిని సంతోష పెట్టవలెనని యీ జీవన వ్యాపారములలో చిక్కుకొనడు.

**ఎఫె 6:10:13,14,15,16,17** తుదకు ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి............ అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును సమస్తము నెరవేర్చిన వారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.
ఏలయనగా మీ నడుమునకు సత్యమను దట్టికట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్త వలననైన సిద్ధ మనసును జోడు తొడుగుకొని నిలువబడుడి..
ఇవన్నియు గాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి.

## 6. A Laborer in the Lords vineyard (దేవుని ద్రాక్షతోటలో పనివాడు):-

**మత్త 20:1-6** ఏలాగనగా పరలోకరాజ్యము ఒక ఇంటి యజమానుని పోలియున్నది. అతడు తన ద్రాక్షతోటలో పని వారిని కూలికి పెట్టుకొనుటకు ప్రొద్దున బయలుదేరి దినమునకు ఒక దేనారము చొప్పున పని వారితో ఒడబడి తన ద్రాక్ష తోటలోనికి వారిని పంపెను. తరువాత అతడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్లి సంతవీధిలో ఊరక నిలిచియున్న మరికొందరిని చూచి వీరును నా ద్రాక్ష తోటలోనికి వెళ్లుడి, యేమి న్యాయమో అది మీకిత్తునని వారితో చెప్పగా వారును వెళ్లిరి. దాదాపు పండ్రెండు గంటలకును, మూడు గంటలకును అతడు మరల వెళ్లి ఆలాగే చేసెను. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్లి మరికొందరు నిలిచి యుండగా చూచి ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారని వారిని అడుగగా,

## 7. A Branch in the vine (దేవుని ద్రాక్షవల్లిలో తీగె):-

**యోహా 15:1-8** నేను నిజమైన ద్రాక్షవల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగ మరి యెక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికి రాని తీగెలను తీసివేయును. ................ ద్రాక్షవల్లిని నేను తీగెలు మీరు............ ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగె వలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగు చేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును.............. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

## 8. A Priest in his Temple (దేవుని ఆలయంలో యాజకుడు):-

1. పేతు 2:9:- **అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.**

## 9. A Stone in his Building (దేవాలయంలో ఒక రాయి):-

1పేతు 2:5 యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్ల వలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు.

## 10.A Member of Christ's Bride (దేవుని వధువు సంఘములో ఒక సభ్యుడు):-

ఎఫె 5:23-27 క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటు వలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనది గాను నిర్దోషమైనది గాను మహిమ గల సంఘము గాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్రపరచి పరిశుద్ధ పరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను.

**ముగింపు:-**

కాబట్టి మనమందరము మన కొరకు సిలువలో రక్తము కార్చి ప్రాణము పెట్టిన యేసయ్య యందు విశ్వాసముంచి, ఆయన ఆజ్ఞాపించునట్లుగా తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో బాప్తీస్మము పొంది క్రొత్తగా జన్మించటం వలన క్రీస్తు సంఘ సభ్యులముగా మార్చబడుదాం. తద్వారా ఈ లోకంలో ఆశీర్వదించబడిన వారముగా పరలోకమును స్వతంత్రించుకొనే వారము గాను స్థిరపడుదాం.

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక! ఆమేన్...**